RNI: TGTEL/25/A0237 MANA SAKSHI GONTHUKA

# మన సాక్షి గొంతుక

తెలుగు దినపత్రిక

ఎడిటర్: గుండ రాజు

చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ




తెలంగాణ/ఆంధ్రప్రదేశ్ సంచిక01 సంపుటి153 పేజీలు 04 మంగళవారం18నవంబర్2025

## ఇందిరమ్మ చీరలు సిద్ధం..

మన సాక్షి గొంతుక డెస్క్ ఇందిరా మహిళా శక్తి' పేరిట బతుకమ్మ చీరలు పంపిణీ చేయడానికి ప్రభుత్వం ఏర్పాట్లు చేస్తోంది. ఈ నెల 19న ఇందిరా గాంధీ జయంతి సందర్భంగా చీరలను పంపిణీ చేయనున్నారు.సంవత్సరం మాత్రం డ్వాక్రా మహిళలకే ప్రాధాన్యత ఇవ్వనుంది. దీంతో తెలంగాణ రాష్ట్రంలోని దాదాపు 65 లక్షల మంది మహిళా సంఘాల సభ్యులకు లబ్ధి చేకూరనుంది.




## వారసత్వ రాజకీయాలకు వ్యతిరేకం

మన సాక్షి గొంతుక డెస్క్ యువత రాజకీయాల్లోకి రాకుంటే దేశాన్ని కుటుంబ వారసత్వ రాజకీయాలు పట్టి పీడించే ప్రమాదముందనిహెూంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ ఆందోళన వ్యక్తం చేశారు. ఇది దేశానికి ఏ మాత్రం మంచి పరిణామం కాదన్నారు. వారసత్వ రాజకీయాలకు ప్రధానమంత్రి నరేంద్రమోదీ తీవ్ర వ్యతిరేకమన్నారు. ప్రపంచంలో నెలకొన్న పోటీ, ఎదురవుతున్న సవాళ్లను భారత్ అధిగమించాలంటే తప్పనిసరిగా యువత రాజకీయాల్లోకి రావాల్సిన అవసరం ఉందన్నారు.



## ఓట్ చోరీతో ఎన్డీయే కూటమి విజయం

మన సాక్షి గొంతుక డెస్క్ బీహార్‌లో దొడ్డి దారిన ఎన్డీయే కూటమి విజయం సాధించిందని టీపీసీసీ చీఫ్ మహేష్‌కుమార్ గౌడ్ ఆరోపించారు.. ఓట్ చోరీ నీ నిరసిస్తూ గాంధీ భవన్ ముందు యూత్ కాంగ్రెస్ నేతల ఆందోళన చేపట్టారు.రాహుల్ గాంధీ ఎనలేని పోరాటం చేస్తున్నారన్నారు. ఓటు విలువ తెలియక ఉండటం శోచనీయమన్నారు. బీహార్ ఎన్నికల్లో సామాన్యులకు తెలియని విషయాలు ఎన్నో ఉన్నాయన్నారు. ఓటు శాతం తక్కువగా వచ్చి ఎన్డీయే సీట్లు గెలవడం వెనక ఆంతర్యం ఏంటని ప్రశ్నించారు. బీహార్‌లో ఓట్ చోరీతో ఎన్డీయే కూటమికి సీట్లు వచ్చాయని ఆరోపించారు





## అంగన్వాడీ చిన్నారులకు విజయ పాలు

మన సాక్షి గొంతుక డెస్క్ అంగన్వాడీ చిన్నారుల కోసం తెలంగాణ ప్రభుత్వం సరికొత్త స్కీమ్ అమలుకు శ్రీకారం చుట్టింది. దేశంలోనే తొలిసారిగా అంగన్వాడీ ప్రీస్కూల్ చిన్నారులకు రోజూ 100 మి.లీ చొప్పున విజయ పాలు పంపిణీ చేసే పైలట్ ప్రాజెక్టును ములుగు జిల్లాలో ప్రారంభించింది.మంత్రి సీతక్క సోమవారం ములుగు జిల్లా కేంద్రంలోని కృష్ణా కాలనీ అంగన్వాడీ కేంద్రంలో లాంఛనంగా ప్రారంభించారు

## జిల్లాలకూ విజయ పాల ఉత్పత్తులు



మన సాక్షి గొంతుక డెస్క్ తెలంగాణ రాష్ట్ర పాల అభివృద్ధి సహకార సంస్థ (విజయ తెలంగాణ డెయిరీ) చైర్మన్ గుత్తా అమిత్ రెడ్డి మాట్లాడుతూ ఇప్పటివరకు రాష్ట్రంలోని ఇతర జిల్లాల్లోని దుకాణదారులు డెయిరీ ఉత్పత్తులు నగరానికి వచ్చి కొనుగోలు చేసి తీసుకెళ్లేవారని చెప్పారు. ఈ ఇబ్బందులు నివారిస్తూ ప్రజలకు విజయ ఉత్పత్తులను సులువుగా లభించేలా చర్యలు తీసుకుంటున్నామని చెప్పారు.ఇందులో భాగంగా రీజనల్ సేల్స్ అనే విభాగాన్ని ఏర్పాటు చేసినట్లు తెలిపారు. దీని ద్వారా మొదటగా సిద్ధిపేట, వరంగల్, ఆదిలాబాద్ మార్గాల్లో నిర్ణీత రోజుల్లో వాహనాలు పాల ఉత్పత్తులతో తిరుగుతాయని వివరించారు. రాబోయే రోజుల్లో మరిన్ని మార్గాల్లో పాల ఉత్పత్తులను పంపించేందుకు ఏర్పాటు చేస్తామని పేర్కొన్నారు



## మాజీ ప్రధానికి మరణశిక్ష

మన సాక్షి గొంతుక డెస్క్ మానవత్వానికి వ్యతిరేకంగా నేరాలు" చేసినందుకు బంగ్లాదేశ్‌లో షేక్ హసీనాకు మరణశిక్ష విధించబడింది.మానవత్వానికి వ్యతిరేకంగా జరిగిన నేరాల కేసులో బంగ్లాదేశ్ మాజీ ప్రధాన మంత్రి షేక్ హసీనాకు బంగ్లాదేశ్ అంతర్జాతీయ నేరాల ట్రిబ్యునల్ మరణశిక్ష విధించింది. గత సంవత్సరం విద్యార్థుల నేతృత్వంలోని తిరుగుబాటుపై ఘోరమైన అణిచివేతకు ఆదేశించినందుకు నెలల తరబడి జరిగిన విచారణను ముగించిన కోర్టు, అవామీ లీగ్ ప్రభుత్వ పతనానికి దారితీసిన కేసులో ఆమెను దోషిగా తేల్చింది

## డిసెంబర్ లో స్థానిక సమరం..

## రెండేళ్ల ప్రజా పాలనపై వారోత్సవాలు

మన సాక్షి గొంతుక డెస్క్ డిసెంబర్ 1వ తేదీ నుంచి 9వ తేదీ వరకు ప్రజాపాలన వారోత్సవాలు నిర్వహించాలని కేబినెట్ సమావేశంలో నిర్ణయం తీసుకున్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి రెండేళ్లు అవుతున్న నేపథ్యంలో తమ ప్రభుత్వం ప్రజల కోసం ఏం చేసిందనే విషయాన్ని ప్రజాపాలన వారోత్సవాల్లో వివరించాలని మంత్రివర్గం తీర్మానించింది. గ్రామ స్థాయిలో ప్రభుత్వ పథకాలు, ప్రభుత్వం చేపట్టిన కార్యక్రమాలను ప్రచారం చేసి.. లోక్‌బాడీ ఎన్నికల్లో జయకేతనం ఎగురవేయాలని నిర్ణయించింది. ప్రజాపాలన వారోత్సవాలు పూర్తయిన తరువాత డిసెంబర్ రెండో వారంలో స్థానిక సంస్థల ఎన్నికల షెడ్యూల్‌ను విడుదల చేసే అవకాశం ఉంది. డిసెంబరు రెండో వారంలో స్థానిక సంస్థల ఎన్నికలను నిర్వహించాలని తెలంగాణ మంత్రి వర్గ సమావేశం నిర్ణయించినట్లు తెలిసింది.



మన సాక్షి గొంతుక

మంగళవారం 18 నవంబర్ 2025


# గెలిచిన నవీన్ అన్నను మర్యాదగా కలిసిన కాంగ్రెస్ సీనియర్ నాయకుడు పగడాల సైదన్న

## బడుగు బలహీన వర్గాల ఆశా కిరణం ఐ ఎన్ టి సి యు మాజీ కాంగ్రెస్ అధ్యక్షుడు సైదులు



**మన సాక్షి గొంతుక ప్రతినిధి కొండల్ నల్లగొండ జిల్లా తిరుమలగిరి సా**గర్ మండల ప్రజా ప్రతినిధి మాజీ ఐ ఎన్ టి సి యు అధ్యక్షుడు కాంగ్రెస్ సీనియర్ నాయకుడు బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి అయినటువంటి పగడాల సైదన్న జూబ్లీహిల్స్ లో గెలిచిన అభ్యర్థి అయినటువంటి నవీన్ యాదవ్ని మర్యాదపూర్వకంగా కలిసి ఆర్థిక శుభాకాంక్షలు తెలియజేశాడు నాగార్జునసాగర్ శాసనసభ్యులు ఐనటువంటి జైవీర్ ఆదేశాల మేరకు నాగార్జునసాగర్ నియోజకవర్గ నుంచి బయలుదేరినటువంటి కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు ఉప ఎన్నికల్లో ఎంతో శ్రమించి ఎంతో కష్టపడి ఇంటింటికి గడపగడపకు కాంగ్రెస్ ప్రభుత్వం చేసినటువంటి పథకాలను వివరిస్తూ అదేవిధంగా కాంగ్రెస్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఎన్నో రకాలైనటువంటి పథకాలు ఫ్రీబసు ఉచిత కరెంటు అదేవిధంగా ఇచ్చిన హామీలను తూచా తప్పక పాటిస్తుంది అని చెప్పి ప్రతి కార్యకర్త లీడర్లు జూబ్లీహిల్స్ లో తమ వంతుగా ప్రయాసపడి ప్రచారం చేశారు అందులో భాగంగా ప్రజాసేవకుడైనటువంటి పగడాల సైదన్న మాత్రం శాసనసభ్యుల జై వీర్ అదేవిధంగా రఘువీర్ అదేవిధంగా మాజీ మంత్రివర్యులు సీఎల్పీ నేత జానారెడ్డి ఆదేశాల మేరకు సీనియర్ నాయకుడుగా ఉండి ఈ గెలుపు బాధ్యతను తన భుజస్కందాల పైన వేసుకొని ఆ ప్రచారం ఎప్పుడైతే మొదలైందో అప్పటినుంచి అయ్యప్ప మాలధారణ లో ఉండి కూడా తన అధిష్టానం ఆదేశాల మేరకు తను ప్రతి పనిలోనూ ప్రతి గడపలోనూ ముందుండి నడిచి నవీన్ యాదవ్ యొక్క విధానాన్ని కాంగ్రెస్ పార్టీ చేసినటువంటి ఉచిత కరెంటు ఉచిత బస్సు ప్రయాణం అదేవిధంగా ఇందిరమ్మ ఇల్లుల గురించి అదే విధంగా లక్ష్మీ కళ్యాణం పనులు పలు పథకాల గురించి వివరంగా ప్రతి ఒక్కరికి తెలియజేశాడు ప్రజాసేవకుడైన పగడాల సైదులు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం నమ్మి అభ్యర్థిగా నవీన్ అన్న యాదవ్ కి టికెట్ ఇవ్వడం నిజంగా రాష్ట్ర యాదవులకు ఎంతో గర్వించదగా విషయం రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు పెట్టుకున్న నమ్మకాన్ని వమ్ము చేయక కాంగ్రెస్ ప్రభుత్వమే గెలవడమే ప్రధాన లక్ష్యంగా పెట్టుకొని ఇచ్చిన టికెట్ ని ఏ రకంగానైనా మా అభ్యర్థిని గెలిపించుకోవాలని ఒక తపన తాపత్రయంతో ముందుండి గెలుపులో అత్యధికంగా 25 వేల మెజార్టీ రావడానికి ప్రధాన కారకులుగా పగడాల సైదన్న టీం పని చేయడం జరిగింది వీరు కూసున్న పోలింగ్ బూత్ లో అత్యధికంగా ఓట్లు నమోదు కావడం కూడా జరిగింది ఆ విధంగా ఈ అవకాశం ఇచ్చినటువంటి మా డైనమిక్ లీడర్ మా శాసనసభ్యులు జై వీరన్న కు ప్రత్యేకమైన ధన్యవాదాలు తెలియజేసుకుంటున్నానా మీద నమ్మకం ఉంచి మా శాసనసభ్యులైనటువంటి కుందూర్ జై వీరన్న మమ్మల్ని ఈ జూబ్లీహిల్స్ ప్రచారంకి పంపియడం కూడా ఆయన నమ్మకాన్ని వమ్ము చేయకుండా మా వంతు బాధ్యత నేను నిర్వర్తించాను అనుకుంటున్నాడు అంతేకాదు మన రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు తను అందెశ్రీ అంత్యక్రియలలో పాల్గొని పాడెపట్టి తన గొప్పతనాన్ని తన ఔన్నత్యాన్ని చాటుకున్నాడు రాష్ట్ర మంత్రివర్యులు ప్రత్యేకమైన ధన్యవాదాలు తెలియజేశాడు ఇంకా మాట్లాడుతూ ప్రాముఖ్యంగా నేను కష్టపడే వ్యక్తి ఎవరైనా ఉంటే వారికి చేదోడు వాదోడుగా ఉండడమే కాదు ప్రతి సహకారం నేను అందిస్తాను అని చెప్పి నా చుట్టుపక్క ఊర్లో కానీ మా నియోజకవర్గ పరిధిలో కానీ ప్రతి ఒక్కరికి పెండ్లి విషయంలో కానీ అదేవిధంగా ఏదైనా అనారోగ్య సమస్యలతో బాధపడుతున్న వారికీ గాని ఏదైనా విద్యార్థి దశ నుండి ఉన్నతమైన చదువులు చదువుకుంటున్న వారికి గాని చదువుకుంటున్నా విద్యార్థులకు కానీ అదేవిధంగా క్రీడల విభాగంలో రాణిస్తున్నటువంటి క్రీడాకారులకు గాని అదేవిధంగా ఎవరైనా చనిపోయిన ఆర్థిక సహాయం గానీ అదేవిధంగా పండగల్లో ఊర్లో ఉత్సవాల గాని నా వంతుగా నా నియోజకవర్గంలో ఉన్నవారికి సహాయం చేస్తూ ఈ యొక్క జీవితము ప్రజాసేవకే అంకితం అనుకొని నా మా అనే తారతమ్య భేదం చూడకుండా బడుగు బలహీన వర్గాలనే చూడకుండా కుల మతాలకు అతీతంగా ప్రతి ఒక్కరికి నా వంతుగా సహాయం చేస్తూ వస్తున్నాను ఇది మా యొక్క శాసనసభ్యులు కూడా మాకు ప్రోత్సహించడం జరుగుతుంది అని అన్నాడు అంతేకాదు నాకు గ్రామస్థాయి నుంచి కేంద్ర స్థాయిలో ఉన్నటువంటి ప్రతి ప్రజా ప్రతినిధులు నాకు అందుబాటులో ఉండడం కూడా నిజంగా అదొక నా ధన్యత అనే నేను అనుకుంటున్నాను అదే విధంగా గెలిచినటువంటి మా యాదవ్ అన్న నవీన్ కు దేవుని ఆశీస్సులతో భవిష్యత్తులో అధిష్టానము మంత్రి పదవి కూడా ఇస్తాదని ఆశిస్తున్నా అని అన్నాడు ఇక జరగబోయే స్థానిక ఎలక్షన్లో గాని అసెంబ్లీ ఎలక్షన్లో గాని ఎంపీటీసీ జెడ్పిటిసి ఏ ఎలక్షన్లోనైనా కాంగ్రెస్ విజయం సాధిస్తాదని విశ్వాసంతో దృఢ సంకల్పంతో నమ్ముతున్నానన్నాడు జై కాంగ్రెస్ జై జై కాంగ్రెస్ అనే నినాదం చేశాడు

# దివికేగిన దివ్యమూర్తి దుబ్బరూప



**మనసాక్షి గొంతుక ప్రతినిధి నక్కల లింగారెడ్డి నాగార్జునసాగర్ నియోజకవర్గం**అనుముల మండలం: నల్గొండ వాస్తవ్యులు కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర మహిళ ఉపాధ్యక్షురాలు దుప్ప రూప బ్రెయిన్ స్ట్రోక్ తో అకాల మరణం చెందారు. నల్గొండ లో హైదరాబాదు రోడ్డు నందు బండారు గార్డెన్ లో వారి జ్ఞాపకార్థ కార్యక్రమం నిర్వహించారు ఈ కార్యక్రమంలో బిషప్ ఈ ఎస్ యోహాను మరియుమరియు రెవరెండ్ దుబ్బా డేవిడ్ రాజు పాల్గొని ఆమె భర్త అయిన మాజీ కౌన్సిలర్ దుబ్బ అశోక్ సుందర్ ని పరామర్శించి వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలియజేసి ఆమె చిత్రపటానికి నివాళులర్పించారు. కిన్నెర డేవిడ్ రాజు,నక్కల లింగారెడ్డి మన సాక్షి గొంతుక రిపోర్టర్ వారి వెంట ఉన్నారు.

# కొమురవెల్లి కి నూతన ఎస్సై గా మహేష్




**మన సాక్షి గొంతుక, కొమురవెల్లి(18 నవంబర్ 2025:** సిద్ధిపేట జిల్లా కొమురవెల్లి మండలం పోలీస్ స్టేషన్ కు నూతన ఎస్సైగా మహేష్ సోమవారం రోజు బాధ్యతలు స్వీకరించారు అనంతరం మల్లికార్జున స్వామి వారిని దర్శించుకుని పూజలు నిర్వహించి తీర్థప్రసాద్ పుచ్చుకున్నారు. ఎస్సై మహేష్ మాట్లాడుతూ శాంతిభద్ర పరిరక్షణకు కృషి చేస్తానన్నారు అవాచనీయ ఘటనలు గొడవలు పేకాట వంటి అసాంఘిక కార్యకలాపాలకు ఎవరైనా పాల్పడితే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు.

# మీ సేవల దోపిడిని అడ్డుకోండి

## కలెక్టర్ కి విజ్ఞప్తి చేసిన సింగరేణి విశ్రాంత కార్మికులు



**మన సాక్షి గొంతుక న్యూస్ : మంచిరియల్ :** మంచిర్యాల జిల్లా లోని మీ సేవ కేంద్రాల యాజమాన్యాల దోపిడి నుండి వేలాది మంది సింగరేణి విశ్రాంత ఉద్యోగులను కాపాడాలని కలెక్టర్ కి విజ్ఞప్తి చేసారు ప్రతి సంవత్సరం నవంబర్ నెలలో విశ్రాంత బొగ్గు ఉద్యోగులు పెన్షన్ దారులు జిల్లాలోని మీ సేవ కేంద్రాలలో జీవన్ ప్రమాణ్ డిజిటల్ లైఫ్ సర్టిఫికెట్స్ తీసుకుంటేనే సింగరేణి పెన్షన్ దారులకు ప్రతి నెల వారి వారి బ్యాంకు ఖాతాలలో పెన్షన్ డబ్బులు జమ అవుతాయి అనే విషయాన్ని తమరికి తెలియజేస్తున్నము సింగరేణి విశ్రాంత ఉద్యోగుల అవసరాన్ని ఆసరా చేసుకొని మీ సేవ కేంద్రాల నిర్వాహకులు వారికి ఇష్టం వచ్చిన విధంగా, ఇస్టారిత్య ఒక్కొక్క మీ సేవా కేంద్రాల ఎజమానులు ఒక్కో పెన్షన్ దారు నుండి 200,150,100 రూపాయిల వరకు తీసుకుంటూ చదువురాని సింగరేణి విశ్రాంత పెన్షన్ దారులను దోపిడీకి గురి చేస్తున్నారని తెలియజేశారు. ఒక కోల్ మైన్స్ పెన్షన్ కు 50 రూపాయిలు సిపి ఎమ్ అర్ ఎస్ ఉద్యోగి వారి జీవిత భాగస్వామికి సంబంధించిన మెడికల్ హెల్త్ కార్డు డిజిటల్ లైఫ్ సర్టిఫికెట్స్ కు 75 రూపాయిలు తీసుకునే విధంగా జిల్లాలోని మీ సేవ కేంద్రాల యజమానులకు ఆదేశాలు ఇవ్వలని జిల్లా కలెక్టర్ ని కోరారుఈ సమావేశం లో అధ్యక్షుడు గజెల్లి వెంకటయ్య, జిల్లా నాయకులు ఏ గంగయ్య , బియ్యాల ప్రభాకర్ రావు , జెడి బీరయ్య,సి ఎచ్ వైకుంతం కె రాజిరెడ్డి , డి సాయిలు , కస్తూరి సూర్యం తదితరులు పాల్గొన్నారు



### కొమురవెల్లి మల్లన్నకు 20 గ్రాముల

# బంగారు లింగం కాయ సమర్పణ

**మన సాక్షి గొంతుక, కొమురవెల్లి:** శ్రీ మల్లికార్జున స్వామి వారి దేవాలయానికి స్వామి వారి అలంకరణ నిమిత్తం 20 గ్రాముల బంగారు లింగం కాయను హైదరాబాద్ ఓల్డ్ నల్లకుంట కు చెందిన ధనకొండ శివకుమార్ దంపతులు సోమవారం రోజు దేవాలయం లో అప్పగించారు. గతంలో వీరి నాన్న (1984లో దొనకొండ కొమురయ్య) సత్రం కూడా నిర్మించారు. ఈ సందర్భంగా ముఖ్య అర్చకులు ఉన్నారు. అకౌంటెంట్ శంకర్ కి అందజేసి రసీదు పొందారు.



# కొమురవెల్లి మల్లన్న జాతర

## బ్రహ్మోత్సవాల వాల్ పోస్టర్ విడుదల

**మన సాక్షి గొంతుక, కొమురవెల్లి:** త్వరలో జరగబోవు కొమురవెల్లి మల్లన్న జాతర బ్రహ్మోత్సవాలు పురస్కరించుకొని, హైదరాబాద్ సెక్రటరిట్ లో దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ, జనగామ నియోజకవర్గ ఎమ్మెల్యే డాక్టర్ పల్లా రాజేశ్వర్ రెడ్డి ల ఆధ్వర్యంలో శ్రీ కొమురవెల్లి మల్లన్న కళ్యాణ మహోత్సవం, జాతర, బ్రహ్మోత్సవాల పోస్టర్ ను విడుదల చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎండోమెంట్ ప్రిన్సిపాల్ సెక్రటరీ శైలజ రామయ్యర్, సిద్దిపేట కలెక్టర్ హైమవతి, ఏవో, ఏఈఓ తోపాటు అన్ని శాఖల అధికారులు పాల్గొనడం జరిగింది.

# రోడ్డు ప్రమాదంలో వ్యక్తి దుర్మరణం

**మన సాక్షి గొంతుక న్యూస్ : రామకృష్ణాపూర్ :** 13/11/2025 రోజున సాయంత్రం 6:30 గంటల సమయంలో దులిశెట్టి మల్లయ్య తండ్రి హనుమంతు, వయస్సు:68 సంవత్సరాలు, కులం: వడ్రంగి, వృత్తి: రిటైర్డ్ సింగరేణి,%ఉ% కార్పెంటర్ , నివాసం: కురుమ పల్లి ఎక్స్ రోడ్, క్యాతనపల్లి మందమర్రి మండలం అను ఆతను నడుచుకుంటూ గద్దెరెగడి లో గల గణేష్ కిరాణం వద్దకు వెళ్లి,అక్కడ పని ముగించుకొని దానికి ఎదురుగా ఉన్న ప్రణవ్ మెడికల్ కు గణేష్ కిరాణం నుండి ఫార్మసీ వైపునకు రోడ్డు దాటుతుండగా అదే సమయంలో మందమర్రి వైపు నుండి మంచిర్యాల వైపునకు వెళుతున్న గుర్తు తెలియని వాహనం దురిశేట్టి మల్లయ్యకు ఢీకొట్టగా అతని తలకు తీవ్ర గాయం కాగా దారిన వెళుతున్న వారు చూసి 108 అంబులెన్స్ ఫోన్ చేసి ప్రభుత్వ ఆసుపత్రి మంచిర్యాలకు తరలించినారు అనంతరం మెరుగైన చికిత్స గురించి వారి కుటుంబ సభ్యులు ఎమ్ జి ఎమ్ హాస్పిటల్ వరంగల్ తీసుకెళ్లగా ఎమ్ జి ఎమ్ హాస్పిటల్ నందు చికిత్స పొందుతూ తేదీ 16/11/2025 రోజున సాయంత్రం సమయంలో దురిశెట్టి మల్లయ్య మృతి చెందాడు. ఇట్టి విషయమై మల్లయ్య భార్య అయిన దురిశెట్టి సులోచన ఫిర్యాదు మేరకు. రజిత అసిస్టెంట్ సబ్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ రామకృష్ణాపూర్ కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు

### మాజీ మావోయిస్టుకి కంటికి శస్త్ర చికిత్స

# చేయించిన కోటపల్లి పోలీస్

ఆయుధాలను మరియు అజ్ఞాతాన్ని వీడండి జనజీవన స్రవంతిలో కలవండి




**మన సాక్షి గొంతుక న్యూస్ : కోటపల్లి:** మంచిర్యాల జిల్లా కోటపల్లి పోలీస్ స్టేషన్ పరిధిలోని పారేపల్లి గ్రామానికి చెందిన ఆత్రం లచ్చన్న, భార్యతో కలిసి గత కొన్ని నెలల క్రితం తెలంగాణ ప్రభుత్వం, పోలీస్ శాఖ ప్రజలకు చేస్తున్నటువంటి వివిధ రకాల సహాయ సహకారాలు లొంగిపోయిన మావోయిస్టుల పట్ల చూపిస్తున్న ఆదరణను గురించి తెలుసుకుని తాము కూడా కుటుంబ సభ్యులతో కలిసి ప్రశాంత జీవితం గడపాలని నిర్ణయించుకొని లొంగిపోయినాడు. మాజీ మావోయిస్టు కు పోలీస్ శాఖ తరుపున ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటూ ఎలాంటి సహాయం సమస్య ఉన్న అండగా ఉంటామని ఇచ్చిన మాట ప్రకారం ఉన్నత అధికారుల ఆదేశాల మేరకు చెన్నూర్ రూరల్ సీఐ బన్సీలాల్,కోటపల్లి ఎస్ ఐ రాజేందర్ ఆత్రం లచ్చన్న కు కంటి చికిత్స ను మంచిర్యాల లోని పవన్ ఆప్టికల్స్ ద్వారా ఉచితంగా కంటి చికిత్స చేయించడం జరిగిందని సీఐ బన్సిలాల్, ఎస్సై రాజేందర్ తెలిపారు

# యువకుడిపై కత్తితో దాడి



**మన సాక్షి గొంతుక న్యూస్: నేన్నెల:** మంచిర్యాల జిల్లా: భూపాలపల్లి జిల్లాకు చెందిన యువకుడు చీర్ రాకేష్ పై నెన్నెల మండలానికి చెందిన ఆటో డ్రైవర్కత్తితో దాడి చేశాడు. ఆదివారం ఓ శుభకార్యానికి హాజరై కారులో వెళ్తుండగా, ఆటోకు కారు తగలడంతో ఇరువురి మధ్య గొడవ జరిగింది. ఈ క్రమంలో ఆటో డ్రైవర్ రాకేష్ ఛాతిలో రెండు చోట్ల కత్తితో పొడిచాడు. నెన్నెల ఎస్సై ప్రసాద్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు

# ముప్పై ఏండ్ల క్రితం కొలవైన ఆర్. ఎఫ్. సి. ఎల్.

# హరిహర సుతుడు శ్రీ అయ్యప్ప స్వామి





**మన సాక్షి గొంతుక గోదావరిఖని**ఫెర్టిలైజర్ సిటీ శ్రీ అయ్యప్ప స్వామి దేవాలయం కు ఒక్క విశిష్ట చరిత్ర ఉంది. గత ముప్పై సంవత్సరాల క్రితం అప్పటి ఎఫ్. సి. ఐ. ఇప్పుడు ఆర్. ఎఫ్. సి. ఎల్ లో ఉన్న శివాలయం, వెంకటేశ్వర స్వామి దేవాలయం ప్రాంగణం ప్రక్క భాగనా చెట్లు,చిత్తడితో ఉన్న స్థలం చిన్న ఆలయంలో ఏర్పాటు చేసుకున్నారు. ఇప్పుడు చాలా అద్భుతంగా భక్తుల దయవల్ల దాతల దయవల్ల ఆనందంగా ఉంది అయ్యప్ప స్వామి శ్రీ అయ్యప్ప స్వామి వారు కొలవయినాడు. పూజారి అశోక్ శర్మ. ఆడెపు లక్ష్మీనారాయణ గురుస్వామి.నాలుగు దశబ్ద కాలం క్రితం రామగుండం లో నళిని హెూటల్ యజమాని నాయక్ అనే గురు స్వామి దివ్య దర్శనం తో ఆయన చాలా మంది జీవితాలలో శబరిగిరిశుని జ్యోతిని నింపడానికి, భక్తి మార్గంలో, సనాతన ధర్మాన్ని రక్షించడానికి చేసిన ఆధ్యాత్మిక సేవ లో భాగంగా శ్రీ అయ్యప్ప స్వామి దేవాలయాలు కొలవయినాయి. ఆలయ కమిటీ సభ్యులు.ఆడెపు రాజేశం. స్వామి.పొన్నం రాజన్న గౌడ్. ఉప్పరి రమణయ్య స్వామి శ్యాంసుందర్ గౌడ్. సధాకర్ గౌడు.శ్రీనివాస్. యాదవ్.ఆ రోజులలో కొంతమంది మాత్రమే స్వాములు, వేలితో లెక్కకు సరిపోయే అంతే ఉన్న స్వాములతో రేకుల షెడ్ తో ఆరంభమైన ఎఫ్. సి. ఐ.శ్రీ అయ్యప్ప సన్నిధానం ఊహించని విధంగా అయ్యప్ప దివ్యమైన చల్లని చూపులతో స్వాముల ద్వారా,భక్తుల ద్వారా,దాతల విశిష్ట సహాయం ద్వారా ఆయన సన్నిదానాన్ని ప్రతి ఏడాది క్రొత్త ప్రేరేపణ తో అభివృద్ధి చేసుకునే విధంగా శ్రీ అయ్యప్ప స్వామి వారు ఆశీర్వధించారు. ఆర్. ఎఫ్. సి. ఎల్. ఎంప్లాయిస్, ఎలుకలపల్లి గేట్, లక్ష్మి పురం, ఎలుకలపల్లి గ్రామం, ఎన్. టి. పి. సి, గోదావరిఖని, 8 వ కాలనీ ఇలా చుట్టూ ఉన్న అనేకమంది కన్నె స్వాముల నుండి గురు స్వాములుగా ఎదిగించిన ప్రసన్నమైన జ్యోతి స్వరూపుడు ఆర్. ఎఫ్. సి. ఎల్. మణికంఠ స్వామి దేవాలయం.ఆర్. ఎఫ్. సి. ఎల్ శ్రీ అయ్యప్ప దేవాలయం సన్నిధానం లో ప్రతి కార్తీక మాసం లో మాలలు, అన్నదానలు, పడి పూజలు ప్రారంభమై స్వాములతో, భక్తులతో, ఆయన సన్నిధానం పూజలతో, అభిషేకలతో విశేషమైన మహిమతో అనేకమంది భక్తుల జీవితాలలో వెలుగులను నింపిన అయ్యప్ప సన్నిధానంగా ప్రసిద్ధి చెందింది. ఆర్. ఎఫ్. సి. ఐ. శ్రీ అయ్యప్ప దేవాలయం ఆలయ కమిటీ అధ్యక్షులు బయ్యపు ప్రభంజన్ రెడ్డి. అప్పుడు చుట్టూ ప్రాంతాలలో సరైన భక్తి మార్గంలో నడిపించే వారు లేక అప్పటి యువత ఇష్టం వచ్చినట్లు జీవిస్తున్న క్రమంలో వారి జీవితంలో అపద్బాంధవుడు అయి అయ్యప్ప స్వామి వారి జీవితంలో వెలుగులను ప్రసాధించిన సాక్ష్యాలు అనేకం ఉన్నాయి.ఇటీవల దాతల సహాయం తో నూతన అన్నదాన క్షేత్రం హంగులతో అర్బటంగా నిర్మించుకున్నారు అన్నదాన ప్రభువు అయ్యప్ప స్వామి...

# వృద్ధాశ్రమాలకు దుప్పట్ల పంపిణీ





**మన సాక్షి గొంతుక న్యూస్// మధిర ప్రతినిధి మంద అశోక్**మధిర పట్టణంలో నవశకం ఆధ్వర్యంలో ఆదరణ ఫౌండేషన్ మరియు ఆర్కే ఫౌండేషన్ వృద్ధ ఆశ్రమాల్లో ఉన్న వృద్ధులకు చలికాలం కావడం వలన దుప్పట్లు పంచడం జరిగింది.ఈ యొక్క కార్యక్రమంలో నవతరం వ్యవస్థాపక అధ్యక్షులు మేకల రమేష్, మధిర నవ శకం ఇన్చార్జ్ మోదుగు కిరణ్ వారి సతీమణి మోదుగు స్పందన మరియు కొమ్ము శ్రీను,కోట జయరాజు,పోలే సుధాకర్, వేము రాములు,గుండ్ల రత్నబాబు,వేల్పుల పవన్, మాగి ముఖేష్,ఇరుగు పుల్లారావు,అమ్మ శ్యామ్ మరియు ఆర్కే ఫౌండేషన్ చైర్మన్ దోర్నాల రామకృష్ణ, ఆదరణ సేవ ఫౌండేషన్ చైర్మన్ నిస్సిహరిని తదితరులు పాల్గొన్నారు.



### దశదినకర్మకు హాజరై నివాళులర్పించిన

# కాంగ్రెస్ నాయకులు

**మన సాక్షి గొంతుక న్యూస్// మధిర ప్రతినిధి మంద అశోక్**


మధిర మున్సిపాలిటీ పరిధిలో ఒకటవ డివిజన్ దిడుగుపాడు గ్రామంకు చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకులు యన్నం కోటేశ్వరరావు తండ్రి వెంకట్ రావు దశదినకర్మకు హాజరై నివాళులు అర్పించిన మధిర మండల కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు సూరంశెట్టి కిషోర్ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు చావా వేణు రంగస్థల కళాకారుల గౌరవాధ్యక్షులు పుతంబాక శ్రీకృష్ణ ప్రసాద్,మండల సీనియర్ కాంగ్రెస్ నాయకులు నిడమానూరు వంశీకృష్ణ, మదిర మార్కెట్ కమిటీ డైరెక్టర్ అద్దంకి రవికుమార్,మండల బీసీ సెల్ అధ్యక్షులు చిలువేరు బుచ్చిరామయ్య,కిసాన్ సెల్ మండల అధ్యక్షులు దుంప వెంకటేశ్వర రెడ్డి,తిరువీధుల రమేష్,ఆళ్ల కృష్ణ తదితరులు పాల్గొని నివాళులు అర్పించారు.



### ఎలక్ట్రికల్ షాపును ప్రారంభించిన

# గాలి రవికుమార్ గౌడ్

**మన సాక్షి గొంతుక ప్రతినిధి గుర్రంపోడు** గుర్రంపోడు మండలం కోయిగూర వాని బావి గ్రామానికి చెందిన పులకరం కృష్ణ నల్లగొండ జిల్లా కేంద్రంలోని మిర్యాలగూడ రోడ్డు నందు ప్రకాశం బజారుకు ఎదురుగా నూతనంగా ఏర్పాటు చేసిన జై హనుమాన్ ఎలక్ట్రికల్ షాపును సోమవారం గుర్రంపోడు మండల మాజీ జెడ్పీటీసీ గాలి రవికుమార్ గౌడ్ రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. యువత స్వయం శక్తితో వ్యాపార రంగంలో రాణించి జీవితంలో స్థిరపడాలని అన్నారు.జై హనుమాన్ ఎలక్ట్రికల్స్ ప్రోప్రైటర్ పులకరం కృష్ణ మాట్లాడుతూ.. తమ వద్ద అన్ని రకముల ఎలక్ట్రికల్ సామానులు,టీవీలు,రిఫ్రిజిరేటర్లు,వాషింగ్ మేషిన్లు,ఎయిర్ కూలర్లు సరసమైన ధరలకు లభిస్తాయని, గుర్రంపోడు మండల పరిసర ప్రాంత ప్రజలు జై హనుమాన్ ఎలక్ట్రికల్ షాపును సందర్శించి తమ వ్యాపార అభివృద్ధికి సహకరించాలని కోరారు.ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీలు ఆవుల వెంకన్న యాదవ్,అయితగోని శంకర్ గౌడ్, గుండెబోయిన కిరణ్ కుమార్ యాదవ్,నల్లగొండ నేషనల్ ఎయిర్ కూలర్స్ అధినేత ఎం.డీ షరీఫ్,పులకరం కృష్ణ కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



# రాంగ్ రూట్లో డ్రైవింగ్ చేస్తే కఠిన చర్యలు తప్పవు

**మన సాక్షి గొంతుక న్యూస్ : మందమర్రి :** మంచిర్యాల జిల్లా మందమర్రి మండలం జాతీయ రహదారి పై రాంగ్ రూట్లో వస్తున్న 25 బైకులను సీజ్ చేసినట్టు మందమరి సిఐ శశిధర్ రెడ్డి తెలిపారు రాంగ్ రూట్లో రావడం వల్ల వాహనదారులు ప్రమాదానికి గురి అయ్యి చనిపోయే అవకాశం ఉందని రాంగ్ రూట్లో వచ్చే వారిని ఎంతటి వారైనా ఉపేక్షించేది లేదని వాహన చోదకులు రోడ్డు భద్రతకు ప్రాధాన్యమిస్తూ నిబంధనలు పాటించాలని సూచించారు అనంతరం సీజ్ చేసిన బైకులను మంచిరాల ఆర్టీవో కార్యాలయానికి తరలించామని తెలిపారు

మన సాక్షి
గొంతుక
మంగళవారం18నవంబర్2025

# ఖని విద్యార్థినికి బంగారు పతకం

## ఏఐ లో ప్రతిభ కనబరచిన సింగరేణి కార్మికుడి తనయ



**మన సాక్షి గొంతుక గోదావరిఖనిగోదావరిఖని** కార్పొరేషన్ ఏరియా.హుజురాబాద్ కిట్స్ ఇంజినీరింగ్ కళాశాలకు చెందిన విద్యార్థిని కైలాస మోనా జెఎన్‌టీయు అఫిలియేటెడ్ కాలేజీలన్నింటిలోనూ అత్యుత్తమ ప్రతిభ కనబరచి బీ.టెక్ (ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ అండ్ మెషీన్ లెర్నింగ్) విభాగంలో బంగారు పతకం సాధించింది. సింగరేణి ఆర్జి–3 ఏరియా ఓసీపీ–2 లో డ్రైవరుగా విధులు నిర్వహిస్తున్న కైలాస లక్ష్మీకాంతరావు–సంధ్యారాణి దంపతులు గోదావరిఖని ఫైవ్ ఇంక్లైన్ ఏరియాలో నివసిస్తున్నారు. వారి ద్వితీయ కుమార్తె మోనా చిన్ననాటి నుంచే చురుకుదనంతో చదువులో ముందంజలో ఉన్నట్లు తల్లిదండ్రులు తెలిపారు. నాలుగో తరగతిలోనే ప్రతిభ కనబర్చిన మోనాను స్కూల్ యాజమాన్యం ప్రత్యేకంగా అభినందించి, తల్లిదండ్రులుగా తమను సన్మానించిన విషయాన్ని వారు గుర్తుచేసుకున్నారు. ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ అండ్ మెషీన్ లెర్నింగ్ కోర్సులో ప్రవేశం పొందినప్పటి నుంచే మోనా పట్టుదలతో పాఠ్యాంశాన్ని ఆకళింపు చేసుకుందని, కళాశాల అధ్యాపకుల సూచనలతో పాటు స్వయంగా గూగుల్ ద్వారా విషయ పరిజ్ఞానాన్ని మరింత విస్తరించుకుందని తల్లిదండ్రులు పేర్కొన్నారు. కళాశాల యాజమాన్యం అందించిన సహకారం, ప్రత్యేక శ్రద్ధ మోనా విజయానికి ప్రధాన కారణమని అన్నారు. ఈ సందర్భంగా మోనా మాట్లాడుతూ డిపార్ట్‌మెంట్ హెడ్, అధ్యాపకులు అందించిన ప్రోత్సాహం వల్లే ఈ విజయాన్ని సాధించగలిగానంది. తల్లిదండ్రులు, అక్కయ్య, మేనమామలు, సహాధ్యాయులు అందరి సహకారం తనకు బలాన్నిచ్చిందని తెలిపింది. కాగా కిట్స్ కళాశాల యాజమాన్యం మోనాను అభినందించింది. త్వరలో జరగనున్న విశ్వవిద్యాలయ స్నాతకోత్సవంలో మోనాకు బంగారు పతకాన్ని ప్రదానం చేయనున్నట్లు తెలిపింది




# ఉద్యోగులకు ఇండ్ల స్థలాలు కేటాయించాలి

**మన సాక్షి గొంతుక ప్రతినిధి/జనగామ:**ఉద్యోగులకు ఇండ్ల స్థలాలు కేటాయించాలని జనగామ జిల్లా టీఎన్జీవోఎస్ యూనియన్ జిల్లా అధ్యక్షులు ఖాజా షరీఫ్ అన్నారు.భాగ్యనగర్ టీఎన్జీవోఎస్ గచ్చిబౌలి హౌసింగ్ సొసైటీ అధ్యక్షులు సత్యనారాయణ గౌడ్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో ఉద్యోగులను ఉద్దేశించి వారు మాట్లాడారు.తెలంగాణా రాష్టం కోసం 48 రోజులుగా సకల జనుల సమ్మె చేసిన ఉద్యోగులది తెలంగాణా రాష్ట్ర సాధనలో కీలక పాత్ర కాదా అని డిమాండ్ చేశారు.గత 125 రోజులుగా నిరసన చేస్తున్న పట్టించుకపోవడం బాధాకరం అని గత ప్రభుత్వం ఇస్తా అని మోసం చేసింది అని,తెలంగాణా రాష్ట్ర అభివృద్ధి లొ ఉద్యోగులది కీలక పాత్ర పోసిస్తున్నారని తెలియజేశారు.మేము ప్రభుత్వానికి వ్యతిరేకం కాదని,125 రోజులనుండి నిరసన చేస్తున్న ఉద్యోగుల సమస్యలను గౌరవ ముఖ్యమంత్రి పరిశీలన చేసి న్యాయం చేయాలని గుర్తు చేశారు.వారి వెంట జనగామ జిల్లా కార్యదర్శి పెండెల శ్రీనివాస్,రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పెర్వారం ప్రభాకర్,ప్రచారకార్యదర్శి నాగార్జున్ తదితరులు పాల్గొన్నారు.ఈ కార్యక్రమానికి యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు మారం జగదీశ్వర్,రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ముజీబ్ హుస్సేన్,33 జిల్లాల అధ్యక్షులు,కార్యదర్శులు వేల మంది హౌసింగ్ సొసైటీ సభ్యులు పాల్గొన్నారు.

# ధాన్యం కొనుగోలు కేంద్రాల ప్రారంభం



**మన సాక్షి గొంతుక ప్రతినిధి గుర్రంపోడు:**చేపూరు మరియు తెరాటిగూడెం గ్రామాలలో %చీణజమీా% ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను నాగార్జునసాగర్ శాసనసభ్యులు శ్రీ కుందూరు జై వీర్ రెడ్డి గారు గురువారం ప్రారంభించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే జై వీర్ రెడ్డి మాట్లాడుతూ, రైతుల సంక్షేమం పట్ల కాంగ్రెస్ ప్రభుత్వానికి ఉన్న బాధ్యతను పునరుద్ఘాటించారు. రైతుల నుండి ప్రతి గింజను ప్రభుత్వమే కొనుగోలు చేస్తుంది అని హామీ ఇచ్చారు. కొనుగోలు కేంద్రాలలో ధాన్యాన్ని విక్రయించిన రైతుల బ్యాంక్ ఖాతాల్లోకి 48 నుండి 72 గంటలలోపు నేరుగా చెల్లింపులు జమ అవుతాయి, చెల్లింపుల్లో ఎలాంటి జాప్యం ఉండదని స్పష్టం చేశారు.అంతేకాక ప్రైవేట్ వ్యాపారులకు తక్కువ ధరకు ధాన్యం అమ్మి మోసపోవద్దని రైతులకు సూచించారు. ఎలాంటి సమస్యలు ఉన్నా కేంద్రాలలో విధులు నిర్వహిస్తున్న అధికారులకు లేదా ప్రత్యక్షంగా తాను తెలియజేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్వో శ్రీనివాసు, వ్యవసాయాధికారి మాధవరెడ్డి, సెంటర్ నిర్వాహకులు పల్లెబోయిన నాగయ్య, వలిశెట్టి వెంకటయ్య, కత్తి గోవర్ధన్ రెడ్డి, మాజీ సర్పంచ్ విజయ్, మాజీ ఎంపీటీసీ వలిశెట్టి మల్లయ్య, గుంజె శేఖర్, కిలారి రామలింగయ్య, నడ్డి శంకర్, కొమ్ము రామలింగయ్య, వలిశెట్టి హరి, పగడాల నాగేష్, జానపాటి చంద్రయ్య, కట్టెబోయిన నాగరాజు, కొట్టే అనిల్, కట్టిపోయిన శ్రీను, నిరసనమెట్ల హరి, కట్టెపోయిన సత్తయ్య, మల్లెబోయిన సోమేష్, కన్నబోయిన సైదయ్య, కన్నెబోయిన సత్తయ్య తదితరులు పాల్గొన్నారు.అదేవిధంగా, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, స్థానిక ప్రజాప్రతినిధులు, యువజనవిద్యార్థి నాయకులు, సంఘ ప్రతినిధులు పెద్ద సంఖ్యలో హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.



# ఆలయ నిర్మాణానికి 22వేల221రూ. విరాళం

**మన సాక్షి గొంతుక ప్రతినిధి ఇబ్రహీంపట్నం:**ఇబ్రహీంపట్నం మండల పరిధిలోని ఉప్పరిగూడ గ్రామంలో నూతనంగా నిర్మిస్తున్న శ్రీరామ దేవాలయ నిర్మాణానికి కమిటీ సభ్యుడైన నల్లోల వినయ్ కుమార్ 22వేల 221రూపాయలు విరాళంగా అందజేశారు. సోమవారం ఆలయ నిర్వాహకులు అభినందించారు. ఈ కార్యక్రమంలో నరసింహారెడ్డి, బూడిద రాంరెడ్డి, అర్జున్ రెడ్డి, దండెం శ్రీశైలం, ఎన్ యాదిరెడ్డి, ఎన్ను ప్రభాకర్ రెడ్డి, నరాల రవీందర్, పోరెడ్డి సురేందర్ రెడ్డి, కమిటీ సభ్యులు నరాల వెంకటేష్, బోసుపల్లి చంద్రశేఖర్, శ్రీరామ్ యాదవ్ ,బూడిద భీమ్ రెడ్డి మడపు శ్రీశైలం తదితరులు పాల్గొన్నారు.

## శ్రీబుగ్గ రామలింగేశ్వర స్వామి జాతరలో పాల్గొన్న బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు దండెం రాంరెడ్డి



**మన సాక్షి గొంతుక ప్రతినిధి మంచాల:** మంచాల మండలం లోని ఆరుట్ల గ్రామ పరిధిలో దక్షిణ కాశీగా వర్ధిల్లుతున్న శ్రీశ్రీశ్రీ బుగ్గ రామలింగేశ్వర స్వామి దేవాలయం వద్ద జాతర సందర్భంగా ఆలయ కమిటీ, గ్రామ పెద్దల ఆహ్వానం మేరకు జాతరలో పాల్గొని స్వామి వారిని దర్శించుకున్న బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు దండెం రాంరెడ్డి. ఈ సందర్భంగా దండం రామిరెడ్డి మాట్లాడుతూ నియోజకవర్గ ప్రజలంతా ఆయురారోగ్యాలతో, సుఖసంతోషాలతో వర్ధిల్లాలని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కొల్లోజు శేఖర్ చారి, దేవసోత్ హథీరామ్, తాంద్ర నరసింహ, పాపా నాయక్, దాసరిమోని ప్రవీణ్ ముదిరాజ్, గణేష్ గౌడ్, వల్లపు వెంకటేష్, బిసి నాయకులు సూర్వి శంకర్ గౌడ్, పూజారి రాజు గౌడ్, పూజారి భాస్కర్ గౌడ్, రాయబండి చక్రపాణి, గడ్డం లింగయ్య, గాదె శేఖర్ ముదిరాజ్, యంజాల రాంబాబు, జోర్రిగల మధు సుధన్ రెడ్డి, తగ్గడిపల్లి అక్షయ్ రెడ్డి, సుదర్శన్ రెడ్డి, సతీష్, మనీష్ గౌడ్, శ్రీనాథ్ నాయక్, వినోద్, నాగి, శరత్, సందీప్, బబ్లూ , నితిన్ తదితరులు పాల్గొన్నారు

## గుండె పోటు తో మరణించిన కాంట్రాక్టు కార్మికురాలు జక్కుల సరోజన కు నివాళులు అర్పించిన



**మన సాక్షి గొంతుక గోదావరిఖనిగోదావరిఖని** కార్పొరేషన్ ఏరియా.ఏఐటియుసి నాయకులు ఎం.ఎ.గౌస్.సింగరేణి ఆర్జీ వన్ ఏరియా లోని శారదా నగర్ పార్క్ లో కాంట్రాక్టు కార్మికురాలిగా పని చేస్తున్న జక్కుల సరోజన గుండె పోటు తో అకాల మరణం చెందగా సింగరేణి కాంట్రాక్టు వర్కర్స్ యూనియన్ ఏఐటియుసి ఆర్జీ వన్ అద్యక్షులు ఎం.ఎ.గౌస్ ఆమె పార్థీవ దేహం పై యూనియన్ జెండా కప్పి పూల మాల వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఎం ఎ గౌస్ ఆమె కుటుంబానికి ప్రగాఢ సంతాపం, సానుభూతి ని వ్యక్తం చేశారు. సింగరేణి లో పని చేస్తున్న కాంట్రాక్టు కార్మికుల ను యాజమాన్యం మెడికల్ చెకప్ ల పేరు తో ఆందోళన లకు గురి చేయడం వల్ల ఆమె హాస్పిటల్ ల చుట్టూ తిరుగుతూ ఆవేదనకు గురి కావడం వల్ల ఆమె మరణించిందని ఆయన పేర్కొన్నారు. సరోజన అకాల మరణం పట్ల కాంట్రాక్టు కార్మికులు తీవ్ర ఆందోళనకు గురి అయ్యారని, యాజమాన్యం మెడికల్ చెకప్ ల కోసం కాంట్రాక్టు కార్మికుల పై ఒత్తిడి చేయవద్దని ఆయన అన్నారు. సాధారణ మెడికల్ చెకప్ లను కొనసాగించాలని ఆయన డిమాండ్ చేశారు. ఇంకా నివాళు లు అర్పించిన వారిలో కాంట్రాక్టు కార్మికులు నరేష్, పోషం, రాయమల్లు, రాజయ్య, తిరుమల, సువర్ణ, స్వప్న తదితరులు ఉన్నారు.



# వివాహ నిశ్చితార్థ వేడుకకు హాజరైన మాజీ ఎంపీపీ

**మన సాక్షి గొంతుక ప్రతినిధి గుర్రంపోడు** గుర్రంపోడు మండలం పాల్వాయి గ్రామానికి చెందిన మన తెలంగాణ దినపత్రిక రిపోర్టర్ బైరెడ్డి రమేష్ కుమార్తె ఆశ్రిత,గుర్రంపోడు మండల కేంద్రానికి చెందిన గంగసాని యాదయ్య కుమారుడు రమేష్ ల వివాహ నిశ్చితార్థ వేడుక సోమవారం కొండ మల్లేపల్లి పట్టణంలోని వీవీఆర్ ఫంక్షన్ హాల్ నందు జరిగినది.ఈ వివాహ నిశ్చితార్థ వేడుకకు నల్లగొండ జిల్లా ఎంపీపీల ఫోరం మాజీ అధ్యక్షుడు, గుర్రంపోడు మండల మాజీ ఎంపీపీ మంచికంటి వెంకటేశ్వర్లు హాజరై కాబోయే నూతన వధూవరులను ఆశీర్వదించి శుభాశీస్సులు అందజేశారు.ఈ కార్యక్రమంలో గుర్రంపోడు మండల ఎలక్ట్రానిక్, ప్రింట్ మీడియా పాత్రికేయులు, పాల్వాయి గ్రామ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# సముద్రాల హర్షిని పుట్టినరోజు సందర్భంగా అన్నదానం



**మన సాక్షి గొంతుక ప్రతినిధి/జనగామ:**పట్టణానికి చెందిన సముద్రాల హర్షిని పుట్టినరోజు సందర్భంగా వారి తల్లిదండ్రులు సముద్రాల సందీప్ గౌతమి లు జనగామ జిల్లా ఆసుపత్రి వద్ద వైద్యం కోసం వచ్చిన ప్రజలకు ఒక పూట ఆకలిని తీర్చి ఘనంగా తమ కూతురు జన్మదిన వేడుకలు జరిపించారు.ఈ సందర్భంగా జనగామ అమ్మ ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షుడు మంతెన మణికుమార్,ప్రధాన కార్యదర్శి వంగ భీమ్ రాజు మాట్లాడుతూ పుట్టినరోజు జరుపుకుంటున్న సముద్రాల హర్షిని చిట్టితల్లికి అమ్మ ఫౌండేషన్ టీం తరపున జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు.ప్రతి ఒక్కరు ప్రజలు వారి పుట్టినరోజు వేడుకలు సందర్భంగా నిరుపేద కుటుంబాలకు నిరాశ్రయులకు అనాధలకు ఒక పూట ఆకలి తీర్చి జరుపుకోవాలని భారత దేశంలో ఆకలి చావులు లేకుండా నియంత్రణ లక్ష్యంగా భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు.ఈ సేవ కార్యక్రమంలో అమ్మ ఫౌండేషన్ వైస్ ప్రెసిడెంట్ రవి,బింగి నరసింహులు,ఉల్లెంగుల మణీ, వెంగళ వరుణ్,అప్పు పాల్గొన్నారు.

## పేదోడి సొంత ఇంటి కల నెరవేర్చడం కాంగ్రెస్

# పార్టీతోనే సాధ్యం



**మన సాక్షి గొంతుక ప్రతినిధి/ శంకర్‌పల్లి: (రాజేష్ గౌడ్ గండేటి):**


శంకర్‌పల్లి మండలం చందిప్ప గ్రామానికి చెందిన శ్రీనివాస్ గౌడ్ లక్ష్మీ వారికి ప్రభుత్వం తరుపున ఇందిరమ్మ ఇళ్లు మంజూరు కావడంతో వారు నూతనంగా నిర్మించిన ఇందిరమ్మ ఇంటిని సోమవారం చేవెళ్ల నియోజక వర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి పామెన భీమ్ భరత్ ప్రారంభించి వారికి నూతన గృహ ప్రవేశ శుభాకాంక్షలు తెలిపి దంపతులకు నూతన వస్త్రాలు సమర్పించారు. ఈ సందర్భంగా భీమ్ భరత్ మాట్లాడుతూ సొంతిల్లు ఓ భరోసా మనకంటూ ఓ గూడు ఉంటే ఆ నీడన కారం, రొట్టె తిన్నా కూడా తృప్తిగా ఉంటుందని, అసంతృప్తి అనేదే ఉండదని గట్టి నమ్మకం అన్నారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర అధికార ప్రతినిధి గౌరి సతీష్, జాతీయ నాయకులు అనంత రెడ్డి, ఏఎంసీ డైరెక్టర్ రవీందర్ రెడ్డి, శంకర్, బద్దం కృష్ణారెడ్డి, శ్రీనాథ్, సమీ, శివ, ప్రశాంత్ రెడ్డి, ఈశ్వర్, శంకర్ పాల్గొన్నారు.



# ఖమ్మం జిల్లా 23వ మహాసభలను జయప్రదం చేయండి.



**తిరుమలయపాలెం నవంబర్ 17 //మన సాక్షి గొంతుక న్యూస్//**ఖమ్మం నగరంలోని పి.డి.ఎస్. యు ఖమ్మం జిల్లా 23వ మహాసభలు జయప్రదం చేయాలని గోడ పోస్టర్లుఆవిష్కరించడం జరిగింది..ఈ సందర్భంగా పి.డి.ఎస్.యు ఖమ్మం జిల్లా ప్రధాన కార్యదర్శి జి మస్తాన్.పాల్గొని మాట్లాడుతూ. పి డి ఎస్ యు ఖమ్మం జిల్లా 23వ మహాసభ ఖమ్మం లో జడ్పీహాల్లో నిర్వహించబోతున్నాము ఈ మహాసభలను జయప్రదం చేయాలని వారు విద్యార్థులకు పిలుపునిచ్చారు. ప్రగశీల ప్రజాస్వామ్య విద్యార్థి సంఘం పి.డి.ఎస్.యు జెండాను ఎత్తిపెట్టి మన తిరుగుబాటు పట్టుకొని ఈ దోపిడి విద్య పునాది కూల్చి శాస్త్రీయ విద్య సాధన కోసం ఉస్మానియా క్యాంపస్ లోని పి.డి.ఎస్.యు పునాది వేసి మతోన్మాదుల తరిమికొట్టిన నిప్పు జన గర్జన మన కామ్రేడ్ జార్జి రెడ్డి జంపాల ప్రసాద్ శ్రీపాద శ్రీహరి కోళ్ల శంకర్ శాంతి పాషా షేర్యాలు రంగవల్లి రమణయ్య రక్తం ఎరులై పారింది పోరు బాటల వేసింది ఉద్యమాల గర్జన నిప్పు కురిపించింది పల్లె నుండి ఢిల్లీ పోరాటాలు నిర్వహించింది అల్లూరి భగత్ సింగ్ బాట పట్టి అమరవీరుల నెత్తుటి త్యాగాల దారిలో పి.డి.ఎస్.యు ముందడుగు సాగుతుంది ఈ సందర్భంగా ఖమ్మం నగరంలోని పి.డి.ఎస్.యు 23వ మహాసభలు జరుపుకోవాలని సభాధ్యక్షులుగా కామ్రేడ్ గోకనపల్లి మస్తాన్ పి.డి.ఎస్.యు జిల్లా కార్యదర్శి ప్రారంభో ఉపన్యాసం. ఐ వి రమణ మాజీ పి డి ఎస్ యు రాష్ట్ర నాయకులు ముఖ్య వక్తలు రవి మారుతి స్పర్శ అధ్యయన వేదిక కాకి భాస్కర్ ఎం తిరుమల పి మహేష్ పి.డి.ఎస్.యు రాష్ట్ర జాతీయ నాయకులు కోల లక్ష్మీనారాయణ ఎస్ వి శ్రీకాంత్ పి డి ఎస్ యు రాష్ట్ర అధ్యక్షులు.పి నాగరాజ్ రాష్ట్ర కార్యదర్శి. చిర్ర రవి గొర్రెపాటి రమేష్ పరకాల లక్ష్మి దేవి శెట్టి విజయ్ తదితరులు పాల్గొని ప్రసంగిస్తారు. ఖమ్మం నగరంలోని నవంబర్ 21న జరగబోయే పి.డి.ఎస్.యు ఖమ్మం జిల్లా 23వ మహాసభలను జయప్రదం చేయాలని వారు విద్యార్థులకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పి డి ఎస్ యు ఖమ్మం డివిజన్ అధ్యక్ష కార్యదర్శులు గాంధీ రాము డివిజన్ ఉపాధ్యక్షులు శ్రీకాంత్ అజయ్ వెంకటేష్ భాను విశ్వంత్ రాకేష్. తదితరులు పాల్గొన్నారు



## సీఎం రిలీఫ్ ఫాండ్ చెక్కును అందచేసిన చేగుంట మాజీ సర్పంచ్ మంచికట్ల శ్రీనివాస్,

**చేగుంట మన సాక్షి గొంతుక ప్రతినిధి స్టాలిన్ నర్సింలు నవంబర్ 17** మెదక్ జిల్లా దుబ్బాక ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి, ఆదేశాల మేరకు చేగుంట మండల కేంద్రానికి చెందిన తిరుమలి కృష్ణ మూర్తి భార్యకు హాస్పిటల్ ఖర్చు నిమిత్తం 60,000/-,60,000/- వేల రూపాయల రెండు సీఎం రిలీఫ్ ఫాండ్ చెక్కును అందచేసిన చేగుంట మండల సర్పంచ్ల ఫోరం అధ్యక్షుడు, చేగుంట మాజీ సర్పంచ్ మంచికట్ల శ్రీనివాస్, లబ్ది దారులకు సీఎం రిలీఫ్ ఫాండ్ చెక్కును అందచేశారు.ఈ కార్యక్రమంలో చేగుంట సీనియర్ నాయకులు మంచికట్ల వంశీ తదితరులు పాల్గొన్నారు.

## బాల్య వివాహం నిర్మూలన పై అవగాహన సదస్సు





**మన సాక్షి గొంతుక ప్రతినిధి ఇబ్రహీంపట్నం:**బాల్యవివాహాలు చేయడం, బాల్య వివాహాలను ప్రోత్సహించడం చట్టరీత్యా నేరమని ఇబ్రహీంపట్నం ఆర్డిఓ అనంతరెడ్డి అన్నారు. ఇబ్రహీంపట్నం మండల కేంద్రంలోని ఇబ్రహీంపట్నం మండల ఆఫీసులో ఎమ్మార్వో సునీతరెడ్డి, ఐసిడిఎస్ సిడిపిఓ వినిత రెడ్డి ఆధ్వర్యంలో బాల్య వివాహలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. అనంతరం బాల్య వివాహాలపై అవగాహన కల్పిస్తూ బేటి బచావో బేటి పడావో పోస్టర్ రిలీజ్ చేసి, ప్రచార రథాన్ని ఆర్డిఓ అనంతరెడ్డి జెండా ఊపి ప్రారంభించారు. సందర్భంగా ఆయన మాట్లాడుతూ బాలికలకు 18 సంవత్సరాలు, బాలురకు 21 సంవత్సరాలు నిండిన తర్వాతే వివాహం చేయాలన్నారు. బాల్య వివాహం జరిపించిన లేదా పాల్గొన్న ఏ వ్యక్తికైనా రెండు సంవత్సరాల కారాగార శిక్ష, లక్ష రూపాయల జరిమానా ఉంటుందని అన్నారు. బాల్యవివాహాలను అరికట్టడంలో అధికారులు, ప్రజా ప్రతినిధుల భాగస్వామ్యం ఎంతో అవసరమన్నారు.18 సంవత్సరాల వయసు నిండకముందు పెళ్లిలు చేయడంతో సంసార జీవితాన్ని మోయలేక ఎన్నో అనర్థాలకు దారి తీస్తుందన్నారు. బాలికలకు బలవంతంగా వివాహాలు చేస్తే చట్టరీత్యా చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో వెంకటమ్మ, ఎంఈఓ హిర్య నాయక్, ఏపిఎం సాంబశివ, ఐసిడిఎస్ సూపర్వైజర్ పల్లవి మణెమ్మ, ఇబ్రహీంపట్నం ఎస్సై సుమలత, ఎన్జీవో యూత్ మెంబర్స్ ఎస్ హెచ్ జి మెంబర్స్ పాల్గొన్నారు.

## 72వ అఖిల భారత సహకార వారోత్సవాలు

### డి సి సి బి చైర్మన్ కొత్త కురుమ సత్తయ్య



**మన సాక్షి గొంతుక ప్రతినిధి తుర్కయంజాల్:**రంగారెడ్డి జిల్లా తుర్కయంజాల్ మున్సిపాలిటీలోని సోమవారం72వ అఖిల భారత సహకార వారోత్సవాల సందర్భంగా ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘము తుర్కయంజాల్ నందు టీజీ క్యాబ్ వైస్ చైర్మన్ డిసిసి చైర్మన్ కొత్త కుర్మ సత్తయ్య ముఖ్యఅతిథిగా హాజరై సహకార జెండా ఎగరవేశారు. ఈ కార్యక్రమములో పాలకవర్గ సభ్యులు కొత్త రామ్ రెడ్డి, వంగేటి లక్ష్మారెడ్డి, సామ సంజీవరెడ్డి, జక్కా కృష్ణారెడ్డి, సామ సత్యనారాయణ రెడ్డి, శీలం లక్ష్మమ్మ, చాపల యాదగిరి, సొసైటీ సెక్రటరీ రాందాస్ గౌడ్, సొసైటీ సిబ్బంది తుర్కయంజాల్ రైతులు తదితరులు పాల్గొన్నారు

## పోలీస్ స్టేషన్ సమక్షంలో ఒకటైన ప్రేమికులు

### ఇరువురు మేజర్ కావడంతో ప్రేమికులను కలిపిన పోలీసులు



**తిరుమలాయపాలెం నవంబర్ 17 //మన సాక్షి గొంతుక న్యూస్//**గత నాలుగు సంవత్సరాలుగా చిగురించిన ప్రేమకు తిరుమలాయపాలెం పోలీస్ స్టేషన్ ను ఆ ప్రేమ జంట ఆశ్రయించగా ఇరువురి అభిప్రాయాలు ప్రేమికులు మేజర్ కావడంతో పోలీసులు ఆ ప్రేమ జంటను ఒకటి చేశారు. వివరాలు ఇలా ఉన్నాయి మండల పరిధిలోని కాకరవాయి గ్రామానికి చెందిన పెనుగొండ ఉప్పలయ్య సులోచన దంపతులకు పెనుగొండ భరత్ 26 సంవత్సరాలు మహబూబాద్ జిల్లా మరిపెడ మండల కేంద్రానికి చెందినవారు . కారంపూడి లింగయ్య అరుణ దంపతులకు ఏకైక కుమార్తె అయిన కారంపూడి కావ్య 25 సంవత్సరాలు కాగా ఇరువురు గత నాలుగు సంవత్సరాలుగా ఒకటే సామాజిక వర్గం కావడంతో బంధుత్వం కూడా దగ్గర అవడం వీరి ప్రేమకు ఆద్యం పోసింది అప్పటినుండి సుమారు నాలుగు సంవత్సరాలుగా వారి మనసులు వారి అభిప్రాయాలు ఒకటి కావడంతో తాము వివాహము చేసుకుందామని ఆలోచన రావటం ఇరువురు హైదరాబాదు నగరంలో బీటెక్ పూర్తి చెయ్యగా భరత్ బీటెక్ పూర్తిచేసి ఓ ప్రైవేట్ కంపెనీలో ఉద్యోగం చేస్తున్నాడు. ఇట్టి గ్రామంలో బీటెక్ పూర్తి చేసుకున్న కావ్య ఉద్యోగ అవకాశాల కోసం ఎదురుచూస్తుంది ఇట్టి క్రమంలో కావ్య తల్లిదండ్రులు వేరే వివాహం చేసేందుకు ప్రయత్నం చేయగా ఇటీవల హైదరాబాద్ నగరానికి భరత్ వద్దకు కావ్య వెళ్లగా ఇరువురు ఏకమయి బోనగిరి యాదాద్రి లక్ష్మీనరసింహస్వామి ఆలయంలో దండలు మార్చుకొని వివాహం చేసుకున్నారు. కావ్య తల్లిదండ్రులు మరిపెడ పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేయగా అప్పటికే వివాహం చేసుకున్న జంట మేజర్ కావడంతో తిరుమలాయపాలెం పోలీసులను ఆశ్రయించి పోలీసులను రక్షణ కోరగా ఇట్టి క్రమంలో పోలీసులు విచారించి ఇరువురి అభిప్రాయాలు తెలుసుకోగా మేము ఇప్పటికే మేజరమని ఇష్టపూర్తిగా ఎవరు బలవంతం లేకుండా మేము ప్రేమించి పెళ్లి చేసుకున్నామని మాకు రక్షణ కావాలని పోలీసులు వేడుకోవడంతో పోలీసులు భరత్ కావ్యాల తల్లిదండ్రులను వారు ఇష్ట ప్రకారం వివాహం చేసుకున్నందున మేజర్ కావడంతో వారికి రక్షణ కల్పించాల్సిన బాధ్యత మాపై ఉందని పోలీసులు వివరించరు. ఇట్టి క్రమంలో పెద్దమనుషుల సమక్షంలో మండల కేంద్రంలో కావ్య భరత్ దండాలు మార్చుకొని వివాహం చేసుకున్నారు. భరత్ కావ్యలను పెద్దమనుషులు దీవించారు.



## కేజీవీబీ పాఠశాల విద్యార్థినికి రాష్ట్రస్థాయి ద్వితీయ బహుమతి

### విద్యార్థిని అభినందించిన స్పెషల్ ఆఫీసర్ రమాకుమారి

**తిరుమలాయపాలెం నవంబర్ 17 //మన సాక్షి గొంతుక న్యూస్//** తిరుమలాయపాలెం కేజీవీబీ పాఠశాలలో 9వ తరగతి చదువుతున్న దీక్ష రాష్ట్ర స్థాయిలో అథ్లెటిక్స్ ద్వితీయ బహుమతి సాధించడం ఎంతో సంతోషంగా ఉందని విద్యతోపాటు కేజీవీబీ పాఠశాల విద్యార్థులు క్రీడల్లో కూడా రాణిస్తున్నారని కేజీబీవీ పాఠశాల స్పెషల్ ఆఫీసర్ రమా కుమారి అన్నారు. 9వ తరగతి చదువుతున్న దీక్ష ఇటీవల హైదరాబాదు నగరంలోని జింఖానా గ్రౌండ్ సికింద్రాబాద్ లో నిర్వహించిన రాష్ట్రస్థాయి అథ్లెటిక్స్ పోటీల్లో ద్వితీయ బహుమతి పొందడం ఎంతో సంతోషదాయకమని ఆమె అన్నారు. దీక్షకు పిఈటి ఎస్ కె షాబానా శిక్షణ ఇవ్వడం విజయానికి దోహదపడిందని ఆమె అన్నారు. మునుముందు కూడా పరీక్షల్లో ఉత్తీర్ణతతో పాటు క్రీడల్లో నైపుణ్యాన్ని సాధిస్తామని ఆమె ఆశాభావం వ్యక్తం చేశారు. దీక్షను మండల విద్యాశాఖ అధికారి శ్రీనివాసరావు అభినందించారు. ఈ కార్యక్రమంలో పిఈటి షబానా విద్యార్థునిలు తదితరులు పాల్గొన్నారు.

# అప్పుల బాధ భరించలేక వ్యక్తి ఆత్మహత్య



**చేగుంట మన సాక్షి గొంతుక ప్రతినిధి స్టాలిన్ నర్సింలు నవంబర్ 17** చేగుంట మండలం పెద్ద శివనూర్ గ్రామానికి చెందిన మాదారం ఎల్లం 40 వృత్తి గ్రామపంచాయతీ సఫాయి వర్కర్ మూడు సంవత్సరాల క్రితం తన ఇంటి నిర్మాణం కోసం లక్ష రూపాయల లోన్ తీసుకున్నాడు.అప్పటి నుంచి కుటుంబ ఆర్థిక పరిస్థితులు క్రమంగా క్షమించాయి. మూడు నెలల క్రితం అతను బైక్ పైనుంచి పడిపోవడంతో ఎడమ చెయి భుజం విరిగింది. దీనివల్ల చికిత్స ఖర్చులు పెరగడంతో అప్పులు మరింత భారమయ్యాయి అప్పుల ఒత్తిడి చికిత్స గాయాలు తీర్చలేక మనస్థాపానికి గురైన ఎల్లం కుటుంబ సభ్యులు లేని సమయంలో పురుగుల మందు తాగి ఆత్మహత్యకు పాల్పడ్డాడు స్థానిక పోలీస్ వారు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు

# సంయుక్త బృందాల ఆధ్వర్యంలో రైతుల క్షేత్రాల సందర్శన



**చేగుంట మన సాక్షి గొంతుక ప్రతినిధి స్టాలిన్ నర్సింలు నవంబర్ 17** మెదక్ జిల్లా చేగుంట మండలం రుక్మాపూర్ గ్రామ రైతులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు ఒక ప్రైవేటు కంపెనీకి చెందిన విత్తనాలను అభివృద్ధి చేసే క్రమంలో వరి పంట ఆశించినంత దిగుబడి లేదు అని చేసిన ఫిర్యాదు మేరకు జిల్లా వ్యవసాయ అధికారి ఆధ్వర్యంలో వ్యవసాయ శాఖ మరియు తెలంగాణ రైతు విజ్ఞాన కేంద్రం శాస్త్రవేత్తలు మరియు తెలంగాణ విత్తనాలు అభివృద్ధి సంస్థ తెలంగాణ విత్తన ధ్రువీకరణ సంస్థ ఆధ్వర్యంలో కమిటీగా రూపొందించి ఈ కమిటీ ఆధ్వర్యంలో సంయుక్త క్షేత్ర పరిశీలన చేయడం జరిగింది ఈ గ్రామ శివారులో వివిధ రైతులకు సంబంధించిన వరి పంటను పరిశీలించడం జరిగింది పంట వివిధ దశలో ఆశించిన చీడపీడలు పంట యొక్క పెరుగుదల వరిలో వచ్చే పిలకలు సంఖ్య మరియు పంట యొక్క అభివృద్ధిలో కీలక దశలను పరిశీలించడం జరిగింది. అన్నారు, ఈ కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ అధికారి శ్రీ దేవ్ కుమార్, తెలంగాణ రైతువిజ్ఞాన కేంద్రం శాస్త్రవేత్తలు కే. రాహుల్ విశ్వకర్మ, డా. ఎ. నిర్మల, సహాయ వ్యవసాయ సంచాలకులు ఆర్. విజయ నిర్మల, మండల వ్యవసాయ అధికారి హరి ప్రసాద్, తెలంగాణ విత్తన మరియు సేంద్రియ ధ్రువీకరణ సంస్థ సహాయ సంచాలకులు ఎం. శివకుమార్, తెలంగాణ విత్తనాభివృద్ధి సంస్థ రీజినల్ మేనేజర్ అతుల్ కుమార్ జైన్, వ్యవసాయ అధికారి రాజనారాయణ, వ్యవసాయ టెక్నికల్ అధికారి వందన, గ్రామ రైతులు తదితరులు పాల్గొన్నారు.

# మెడికల్ టెస్టుల పేరుతో కాంట్రాక్ట్ కార్మికులను భయభ్రాంతులకు గురిచేస్తున్న సింగరేణియాజమాన్యం



**మన సాక్షి గొంతుక గోదావరిఖని**గోదావరిఖని కార్పొరేషన్ ఏరియా.తోటమాలి కార్మికురాలు సరోజన మృతికి సింగరేణి యాజమాన్యమే కారణం. మృతురాలి కుటుంబాన్ని సింగరేణి యాజమాన్యం అన్ని రకాలుగా ఆదుకోవాలిపి ఎస్ సి డబ్ల్యూ యు టి యు సీఐ.రాష్ట్ర ప్రధాన కార్యదర్శితో కల రమేష్సింగరేణిలో పనిచేస్తున్న కాంట్రాక్ట్ కార్మికులను మెడికల్ టెస్ట్ ల పేరుతో తీవ్ర ఇబ్బందులకు గురి చేస్తున్నది. సింగరేణి హాస్పిటల్ లో టెస్టులను నిర్వహించవలసిన సింగరేణి యాజమాన్యం ఇక్కడ పరికరాలు లేవనే సాకుతో వారిని కరీంనగర్ , వరంగల్, హైదరాబాద్ ప్రైవేట్ ఆస్పత్రుల చుట్టూ తిప్పుతోంది. ప్రతి మహిళా కార్మికురాలికి స్కానింగ్ ల పేరుతో ప్రైవేటు స్కానింగ్ సెంటర్లకు పంపుతూ వారిని ఆర్థికంగా మానసికంగా తీవ్ర ఇబ్బందులకు గురిచేస్తుంది. కాంట్రాక్ట్ కార్మికులు అనారోగ్యంతో ఉంటే వైద్యాన్ని అందించాల్సిన కనీస బాధ్యతను కూడా సింగరేణి యాజమాన్యం నిర్వహించడం లేదు. శారద నగర్ లో తోటమాలి కార్మికురాలుగా పనిచేస్తున్న సరోజన అనే కార్మికురాలని గుండె బాగా లేదని సాకుతో ప్రైవేట్ ఆస్పత్రుల చుట్టూ వారాల తరబడి తిప్పుతూ తీవ్ర ఆందోళనకు గురి చేయడం మూలంగా ఆ కార్మికురాలు మరణించడం జరిగింది. సరోజన మృతికి సింగరేణి యాజమాన్యమే పూర్తి బాధ్యత వహించాలి. సింగరేణి ఆస్పత్రుల్లో మాత్రమే టెస్టులు నిర్వహించాల్సిన సింగరేణి యాజమాన్యం ప్రైవేటు ఆసుపత్రులకు పంపాల్సిన అవసరం ఏమిటని సింగరేణి యాజమాన్యాన్ని ప్రశ్నిస్తున్నాం. కాంట్రాక్ట్ కార్మికులకు అసలు మెడికల్ టెస్టులు నిర్వహించాల్సిన అవసరమే లేదని తెలియజేస్తున్నాము. సింగరేణి యాజమాన్యం తీవ్ర మానసిక ఒత్తిడికి గురి చేయడం మూలంగానే సరోజన అనే తోటమాలి కార్మికురాలు చనిపోవడం జరిగింది. కనీస వైద్యం అందించలేని సింగరేణి యాజమాన్యం కాంట్రాక్టు కార్మికులను మెడికల్ టెస్ట పేరుతో ఇబ్బందులకు గురి చేసే విధానాన్ని మానుకోవాలని డిమాండ్ చేస్తున్నాము. సింగరేణి యాజమాన్యం ఒత్తిడి మూలంగా మరణించిన సరోజన అనే తోటమాలి కాంట్రాక్టు కార్మికుల కుటుంబాన్ని ఆదుకోవాలని డిమాండ్ చేస్తున్నాము.

# సిద్దేశ్వరుని దర్శించుకున్న జిల్లా జడ్జి

## శాలువలతో సన్మానించిన గుట్ట చైర్మన్ మల్లారెడ్డి..

**మన సాక్షి గొంతుక ప్రతినిధి**

బచ్చన్నపేట మండలం కార్తీక మాసం చివరి సోమవారం సందర్భంగా జనగామ జిల్లా జడ్జి బచ్చన్నపేట మండలం, కొడవటూర్ గ్రామంలో శ్రీ సిద్ధేశ్వర స్వామి వారిని దర్శించుకొని, అభిషేకం కార్యక్రమంలో పాల్గొనడం జరిగింది. ఈ కార్యక్రమం లో సిద్ధేశ్వరస్వామి దేవస్థానం చైర్మన్ ఆముదాల మల్లారెడ్డి శాలువాలతో సత్కరించడం జరిగింది. ఈ కార్యక్రమం లో ఆలయ ఈఓ డైరెక్టర్లు, ఆలయ సిబ్బంది, మరియు అర్చకులు పాల్గొనడం జరిగింది.






# జాతర ఏర్పాట్లను పరిశీలించిన సీఐ రామ్ నరసింహా రెడ్డి

**జగిత్యాల జిల్లా నవంబర్ 17 మనస్సాక్షి గొంతుక న్యూస్ ప్రతినిధి (గంగాధర మధుసూదన్)** గొల్లపెల్లి మండలం మల్లన్న పేట గ్రామంలో ఈ నెల 26 నుండి వచ్చే నెల 18 వరకు ప్రతి ఆది, బుధవారల్లో ఏడు వారాల పాటు జరగనున్న శ్రీ మల్లికార్జున స్వామి (దొంగ మల్లన్న) జాతరకు సంబంధించిన ఏర్పాట్లను సోమవారం రోజు ధర్మపురి సిఐ రామ్ నరసింహా రెడ్డి మరియు ఎస్సై కృష్ణ సాగర్ రెడ్డి పరిశీలించరు నిర్వాహకులకు పలు సూచనలు చేశారు. జాతరలో ఎలాంటి అవాంఛనీయ ఘటనలు, దొంగతనాలు జరగకుండా సీసీ కెమెరాలు ఏర్పాటు చేసి నిరంతరం పర్యవేక్షించాలని, దూర ప్రాంతాల నుండి వచ్చే భక్తులకు పార్కింగ్ సదుపాయం కల్పించి ట్రాఫిక్ సమస్య తలెత్తకుండా చూడాలని నిర్వాహకులకు సూచించారు. ఈ కార్యక్రమంలో ఏఎంసీ చైర్మన్ భీమ సంతోష్, ఆలయ కమిటీ చైర్మన్ శాంతయ్య, ఇఓ విక్రమ్, గ్రామ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# మధ్యాహ్న కార్మికులకు కనీస వేతనం ఇవ్వాలి




**మన సాక్షి గొంతుక ప్రతినిధి ఇబ్రహీంపట్నం** మధ్యాహ్న భోజన కార్మికులకు కనీస వేతనం 10 వేతనం ఇవ్వాలి అని డిమాండ్ చేస్తూ మధ్యాహ్న భోజన కార్మికుల రాష్ట్ర 4వ మహాసభలను సందర్భంగా ఇబ్రహీంపట్నం మార్కెట్ యాడ్ నుండి ఎన్ఆర్ గార్డెన్ దాకా భారీ ర్యాలీ నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా సిఐటియు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎస్ వి రమ, మధ్యాహ్నం భోజన రాష్ట్ర అధ్యక్షులు యెలామోని స్వప్న గారు మాట్లాడుతు... మధ్యాహ్న భోజన కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలపై సిఐటియు రాష్ట్రవ్యాప్తంగా పోరాడుతున్నది. కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల్లో ప్రకటించిన రూ.10వేల వేతన సాధనకై కనీస వేతనాల అమలుకై, పని భద్రత తదితర డిమాండ్ల సాధనకోసం, భవిష్యత్ కార్యాచరణ రూపొందించేందుకు ఈ మహాసభలు నిర్వహిస్తున్నాము. రాష్ట్రం నలుమూలల నుండి 300 మంది ప్రతినిధులు హాజరై నారు రాష్ట్రవ్యాప్తంగా సుమారు 54,021 మంది 25 వేల పాఠశాలలో 24 లక్షల మంది విద్యార్థులకు మధ్యాహ్న భోజన పథకం కార్మికులు భోజనం వండి పెడుతున్నారు. పెరిగిన ధరలతో పోల్చితే గతంలో కేటాయించిన బడ్జెట్ సరిపోవటం లేదు. ధరల పెరుగుదలతో కార్మికులు తీవ్ర ఆర్థిక ఇబ్బందులు పడుతున్నారు. బడీ పిల్లలను బడిబాట పట్టించేందుకు పేద పిల్లలకు పుట్టెడు మెతుకులు పెట్టే లక్ష్యంతో 2001లో దేశంలో మధ్యాహ్న భోజన పథకం ప్రారంభమైంది. ఈ పథకంవల్ల దళిత గిరిజన వెనుకబడిన తరగతులకు చెందిన వారు. ఈ పథకంలో దేశవ్యాప్తంగా 26 లక్షల మంది తెలంగాణ రాష్ట్రంలో 54,000 మంది కార్మికులు పేద దళిత గిరిజన బడుగు బలహీన వర్గాల ప్రజలకు సేవ చేస్తున్నారు. ఇంతటి కీలకమైన విధినిర్వహణలో శ్రమిస్తున్న కార్మికులకు కనీస వేతనాలు, సంక్షేమ పథకాలు, పిఎఫ్, ఈఎస్ఐ వంటి సౌకర్యం కల్పిచడం లేదు, ఉద్యోగ భద్రత లేదు, ప్రభుత్వం ఇచ్చే హామీలు అమలు కావడం లేదు.ఈ కార్యక్రమం లో సిఐటియు రాష్ట్ర కార్య దర్శి పద్మ శ్రీ, శ్రీకాంత్, సిఐటియు జిల్లా కార్య దర్శి చంద్ర మోహన్, జిల్లా అధ్యక్షులు జె రుద్ర కుమార్, జిల్లా కోశాధి కారి జి కవిత, జిల్లా ఉపాధ్యక్షులు కిషన్, జెగదీశ్, పెంటయ్య, జిల్లా సహాయ కార్య దర్శి చింత పట్ల ఎల్లేశ, ఎ ఎల్లయ్య, జిల్లా కమిటీ సభ్యులు, ఈ నర్సింహా, టి నర్సింహా, పి జెగన్, పి కృష్ణ, చందు నాయక్, సత్యనారాయణ, శ్రీను, బాలమణి, బుగ్గ రాములు తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ ఇచ్చిన అన్ని హామీలు బూటకమే...



**మన సాక్షి గొంతుక ప్రతినిధి టి రాజగోపాల్** మన సాక్షి గొంతుక నవంబర్ 17 హైదరాబాద్ బీసీలకు ఇచ్చిన 42 శాతం రిజర్వేషన్ హామీ ఇవ్వకుండా ఎన్నికలకు పోతే ఊరుకోం అని కేటీఆర్ రంగారెడ్డి యువసేన అధ్యక్షుడు విజయ్ కుమార్ అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూరాష్ట్రం అగ్నిగుండం అవుతుంది అని ప్రజలు కాంగ్రెస్ ప్రభుత్వం మీద తిరగబడతారు. అని ఆయన అన్నారు.బీసి రిజర్వేషన్ సాధన కోసం కాంగ్రెస్ పార్టీ ఏం పోరాటం చేసింది.ఢిల్లీలో మీరు చేసిన పోరాటం ఏంటి. ఆయన ప్రశ్నించారు.చట్టబద్ధంగానే బీసీలకు 42 శాతం రిజర్వేషన్ ఇవ్వాల్సిందే. బీజేపీ ఎంపీ లు కేంద్రాన్ని ఎందుకు అడగరు అని ఆయన అన్నారు.మోడీ ని ఒప్పించి బీసీ బిల్లు పాస్ చేయించాలి కదాబీసీ రిజర్వేషన్ అంశాన్ని బీజేపీ ఎంపీ లు పార్లమెంటు లో ఎందుకు ప్రస్తావించలేదు అని కాంగ్రెస్, బీజేపీలు బీసీ లను మోసం చేస్తున్నాయిఈ రెండు పార్టీల అధికారంలో ఉన్నాయి.బీసీ రిజర్వేషన్ కు బీఆర్ఎస్ కట్టుబడి ఉంది .అసెంబ్లీ తీర్మానం కూడా బీఆర్ఎస్ చేసింది.మహిళ బిల్లు కూడా బీఆర్ఎస్ పోరాటం ఫలితమే.బీసీ రిజర్వేషన్ ఇవ్వకపోతే మరొక పోరాటం తెలంగాణ రాష్ట్రంలో మొదలవుతుంది. అని ఆయన హెచ్చరించారు.అనేక ఉద్యమాలు పుట్టిన తెలంగాణలో మళ్లీ బేస్ ఉద్యమం పుడుతుంది. జూబ్లీహిల్స్ ఎన్నికలు చూసి వాపుని చూసి బలుపు అనుకుంటే నడవదు. అని ఆయన అన్నారు.

# మిరపలో చీడపీడల నివారణకు కృషి విజ్ఞాన కేంద్ర శాస్త్రవేత్తలు సూచనలు



**తిరుమలాయపాలెం నవంబర్ 17 //మన సాక్షి గొంతుక న్యూస్//**రైతులు సాగు చేసే మిరప తోటల్లో ఏరుకుల్లు కొమ్మకుల్లు నివారణకు కృషి విజ్ఞాన కేంద్రం వైరా శాస్త్రవేత్తలు పలువురు రైతులకు సూచనలు చేశారు. కూసుమంచి తిరుమలాయపాలెం మండలాల్లో వారు పలు తోటలను పరిశీలించారు. తిరుమలాయపాలెం మండల పరిధిలోని తాళ్ళచెరువు బీరోలు గ్రామాల్లో రైతులు సాగుచేసిన మిర్చి తోటలను వారి పరిశీలించారు. టి. సుచరిత దేవి, ప్రోగ్రాం కోఆర్డినేటర్, డా వి. చైతన్య, ఉద్యాన శాస్త్రవేత్త, డా . టి. పావని, కీటక శాస్త్రవేత్త, ఫణి శ్రీ,, వ్యవసాయ విస్తరణ శాస్త్రవేత్త, విజ్ఞాన కేంద్రం ,వైరా మరియు పాలేరు ఉద్యాన అధికారి పి. అపర్ణ, కూసుమంచి మండల వ్యవసాయ అధికారి వాని, మరియు రైతులు కోటేశ్వరరావు, నాగేశ్వరావు, మంగత్య మరియు కృష్ణ, బాబురావు తదితరులు పాల్గొన్నారు.

# జనకళ్యాణ్ దివాస్ ను విజయవంతం చేయండి



**తిరుమలాయపాలెం నవంబర్ 17 //మన సాక్షి గొంతుక న్యూస్//**తిరుమలాయపాలెం మండల కేంద్రం నందు సోమవారం నియోజకవర్గ ముఖ్య నాయకుల సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా జిల్లా అధ్యక్షులు చెరుకుపల్లి నాగేశ్వరావుఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా జిల్లా అధ్యక్షులు చెరుకుపల్లి నాగేశ్వరరావు పాల్గొన్నారు. ఈ సమావేశంలో జోనల్ ఇంచార్జ్ పల్లెపొంగు విజయ్ కుమార్, జిల్లా ఇన్చార్జ్ అయితగాని శ్రీనివాస్ గౌడ్,జిల్లా కార్యదర్శి మట్టే నాగేశ్వరావు,నియోజకవర్గ ఇన్చార్జులు బుర్ర ఉపేందర్, నల్లగట్టు శంకర్,పాలేరు అసెంబ్లీ అధ్యక్షులు ఎన్నబోయిన రమేష్, జనరల్ సెక్రటరీ కొమ్ముపూలే,కార్యదర్శి పోలేపొంగు మల్సూర్,కూసుమంచి మండల అధ్యక్షులు శీలం రామకృష్ణ,తదితరులు పాల్గొన్నారు.